18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 10 మార్చి 2025 పేజీలు : 8


## తోట్ల ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్, మేజర్ న్యూస్ ( మార్చ్ 09)ః వికారాబాద్ మున్సిపాలిటీ పరిధి ఎన్నేపల్లిలో తోట్ల ఎల్లమ్మ తల్లి సహిత పరశురామ నాగప్రతిష్ట ఆలయ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పున నిర్మాణ ధర్మకర్త రత్నారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లిమంజుల రమేష్ కుమార్, నాయకులు మైపాల్ రెడ్డి,వి. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# దిగుబడి తగ్గింది ,, ధర పెరిగింది...

▶▶ గత రెండేళ్లుగా రూ.600 నుండి రూ.1200 క్వింటాళ్లు విక్రయాలు ▶▶ నేడు మార్కెట్లో రూ.2500 నుండి రూ.2800 అమ్మకాలు ▶▶ మార్కెట్ లేక హైద్రాబాద్ మలక్‌పేటకు తరలింపు



మార్కెట్‌కు సంచులల్లో నింపి సిద్ధం చేస్తున్న రైతులు.




ట్రాక్టర్ల ద్వార మార్కెట్‌కు తరలిస్తున్న రైతులు

5 లో

## మొమిన్‌పేట్ సీఐ కె.నవీన్ కుమార్ బదిలీ

▶▶ నూతన సీఐగా జి.వెంకట్ నియమాకం

▶▶ ఏడాదిగడవక ముందే సీఐ నవీన్ కుమార్ బదిలీ...!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 09)ఃవికారాబాద్ జిల్లా మొమిన్‌పేట్ సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్(సీఐ)గా పనిచేస్తున్న కె.నవీన్ కుమార్‌ను డిసిఆర్‌బికి బదిలీ చేస్తూ మల్టీ జోన్-2 ఐజి వి.సత్యనారాయణ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.ఆయన స్థానంలో మొమిన్‌పేట్ నూతన సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్( సీఐ)గా ఐజి కార్యాలయంలో వెయిటింగ్‌లో ఉన్న జి.వెంకట్‌ను నియమించారు.సీఐ కె.నవీన్ కుమార్ మొమిన్‌పేట్ సీఐగా బాధ్యతలు చేపట్టి ఏడాదిగడవకముందే బదిలీ కావడం గమనార్హం.

# కెసిఆర్ క్రికెట్ ట్రోఫీ కైవసం చేసుకున్న ఆల్ఫా 11 టీం....




మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 9)ః తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజున పురస్కరించుకొని మణికొండ మున్సిపల్ నాయకులు బొమ్ము ఉపేంద్రనాద్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పెద్ద మంగళవారంలో గల హాట్‌స్పాట్ క్రికెట్‌గ్రౌండ్‌లో కెసిఆర్ ట్రోఫి క్రికెట్‌ను మొదలు పెట్టగా మార్చి 1న ఫైనల్ ఆడటంతో కెసిఆర్ క్రికెట్ ట్రోఫీలో మొదటి స్థానం కౌవసం చేసుకున్నారు ఆల్ఫా 11 టీం. ఈ సందర్భంగా టీం వారు శ్రీకాంత్‌కి 75వే, రెండవ స్థానం 50 వేలు ఆరోలియా అవేంజర్స్‌టీ అజయ్‌కి, జై హణుమాన్ 11టీం రమేష్‌కి 25వేలు అందించగా సిరిస్‌ప్రదమ ఆటగానిగా దీపక్ సింగ్, బ్యాట్స్ మ్యాన్‌గా రమేష్‌సింగ్ సాధించారని అలాగే అట్లాగే బెస్ట్ బౌలర్ మనోజ్ కాగా, బెస్ట్ పీల్డర్ రఘులకు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కార్తీక్ రెడ్డి చే ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీతారాం దూళిపాళ, కుంబగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, రూపారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్‌రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, రామసుబ్బారెడ్డి, మాల్యాద్రినాయుడు, యాలల కిరణ్, శ్రీనాథ్, బానుచందర్, సుమనళిని, కందాడ ప్రవీణ్, కృపాకర్, మహేందర్, రమణమూర్తి, హుసేన్, తిరుపతి, సాగర్, మోనిష్, బిందు, అనుషా, అన్షు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం

▶▶ మీర్పేట్ కార్పొరేషన్లోని 70 కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సుమారు 500 మంది పైగా హాజరయ్యారు

▶▶ టాక్స్‌లు తగ్గించే వరకు తమ వంతు ప్రయత్నం చేస్తాం






బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 09): ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్పర్ అసోసియేషన్ మీర్పేట్ కార్పొరేషన్ లో అధిక టాక్స్ లను తగ్గించాలని కాలనీస్ సమావేశం నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వంగ శంకరమ్మ గార్డెన్ లో ఆదివారం ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్పర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ లోని అధిక ఇంటి పన్నులను తగ్గించడానికి ఫెడరేషన్ కాలనీల అధ్యక్షులు జనరల్ సెక్రెటరీలు దాదాపు 70 కాలనీలతో 500 మంది సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చల్లా నరసింహారెడ్డి మాజీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరు కావలసి ఉండగా అనారోగ్య కారణం వల్ల ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా రెడ్డి హాజరు కాలేదు, చల్లా తో పాటు వివిధ కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఫెడరేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి జనరల్ సెక్రెటరీ వంటేరు నరసింహారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ఆంజనేయులు బడంగ్పేట్ జిహెచ్ఎంసి మున్సిపాలిటీలో అనుసరిస్తున్నటువంటి టాక్స్ విధానాన్ని టాక్స్ తగ్గించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తామని అన్నారు. టి ఎస్ యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా కాలనీలోని సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలకు కలిసికట్టుగా అందరం ఏకతాటిపై ఉండి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ కాలనీలా అభివృద్ధికి తోడ్పాటు కల్పిస్తూ ఆదర్శవంతమైన ఫెడరేషన్ వెల్ఫర్ అసోసియేషన్ కాలనీస్ పేరు పొందాలని ఆకాంక్షించారు. అదేవిధంగా అసోసియేషన్ వారు టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ కి శాలువతో ఘనంగా సత్కరించి మెమేంటోను ఫెడరేషన్ ప్రతినిధులు వెంకటయ్య, మల్లారెడ్డి, ప్రేమ్చందర్ రెడ్డి, తో కలిసి అధ్యక్షులు జనరల్ సెక్రెటరీ చేతుల మీదగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ప్రతినిధులు వెంకటయ్య, మల్లారెడ్డి, ప్రేమ్ చందర్ రెడ్డి,, పద్మాచారి, శ్రావణ్, ప్రభాకర్ రావు, జగన్ రెడ్డి, శాంతమూర్తి,సుధాకర్ రెడ్డి, సహదేవ్, అర్జున్, మాలతి, సునీత, రాజేశ్వర్ రెడ్డి, చల్లా బాలిరెడ్డి, సురేందర్ రెడ్డి, భాస్కర్, మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మారుతీ నగర్‌లో పవర్ బోర్ పనులు ప్రారంభం

**నీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు : కార్పొరేటర్ శ్రవణ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసు కుంటున్నట్లు కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ తెలిపారు. డివిజన్ పరిధిలోని మారుతీ నగర్ శివాజీ పార్క్ లో 5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించను న్న పవర్ బోర్ పనులను ఆయన ప్రారం భిం చారు. అదే విధంగా మారుతీనగర్ కమ్యూ నిటీ హాల్ ఆవరణలో పాడైపోయిన బోరును రిపేర్ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరే టర్ శ్రవణ్ మాట్లాడుతూ...శివాజీ పార్క్ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటానని అయితే స్థానికులు తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంఘ సభ్యులు పంజాల హరినాథ్ గౌడ్, ఆనంద్, అనిల్, జై కృష్ణ, శంకర్, బాలకృష్ణ, మహేంద ర్, కోటి,సాయి,రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి పరిశోదకులు డా. పబ్బతి శ్రీకృష్ణను స్ఫూర్తిగా తీసుకోవాలి

**▶▶ తెలంగాణ, ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్, బక్కిని వెంకటయ్య,** **▶▶ సుప్రీం కోర్ట్ న్యాయవాది, వడ్లమూరి కృష్ణస్వరూప్.**

సైఫాబాద్, మేజర్ న్యూస్: ఉస్మానియా యూనివర్సిటీ, జెనెటిక్స్ విభాగంలో డాక్టరేట్ పొందిన, పబ్బతి శ్రీకృష్ణను సన్మానించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కిని వెంకటయ్య,దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు. సుప్రీంకోర్టు న్యాయవాది, వడ్లమూరి కృష్ణ స్వరూప్. సైఫాబాద్ లోని ఏజీ ఆఫీస్ ఎదురుగా ఉన్న శాంతి చక్ర అపార్ట్మెంట్ లోని, డాక్టర్ అంబేద్కర్ రిసోర్స్ సెంటర్లో ఆదివారం జరిగిన సన్మాన కార్యక్రమంలో వారు అతిధులుగా పాల్గొన్నారు. ఈ.సందర్భంగా సాలువాలతో డా.పబ్బతిని సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరు ప్రాంతం లోని పేద ఎస్సీ కుటుంబం నుంచి ఉన్నత చదువులు చదువుకొని, యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన పబ్బతి శ్రీకృష్ణను వారు అభినందిం చారు. జెనెటిక్ రీసెర్చ్ స్కాలర్లు చాలా తక్కువ మంది డాక్టరేట్ పూర్తి చేస్తారని, అందులో పద్ధతి శ్రీకృష్ణ అగ్రగన్యు డని తెలియజేశారు. వీరు చేసిన పరిశోధనా ఫలాలు సమాజానికి అందాలంటే ప్రభుత్వాలు డాక్టర్ పొందిన పరిశోధనలకు ప్రోత్సహించాలని, వీరికి ఆర్థిక నిధులు సమకూర్చాలని, యూనివర్సిటీలో అధ్యాపక ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పబ్బతి శ్రీకృష్ణ కేవలం తన వ్యక్తిగత చదువు మీద దృష్టి పెట్టకుండా, సమస్త సమాజం యొక్క జీవన సామాజిక సమస్యలు పరిష్కారం కోసం. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం దళితుల ఐక్యత కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం వెలుగులో, స్వర్గీయ పివి రావు పోరాట స్ఫూర్తితో ప్రజలకు సేవా దృక్పథంతో, ప్రస్తుతం పనిచేయడం అభినంద నీయమన్నారు. ఇలాంటి మేధావుని శ్రీ పబ్బతి శ్రీకృష్ణ, తల్లి ఉషమ్మ సమాజానికి మంచి సోషల్ రీసెర్చ్ పరిశోధకుడ్ని అందించారని కొనియాడారు. కేవలం యూనివర్సిటీలో డాక్టర్ పట్టాలు పొందినంత మాత్రాన ఉపయోగ ఉండదని వాటి ఫలాలు సమాజానికి ప్రజల జీవన ప్రమాణాల మెరుగు కోసం పరిశోధన ఫలాలు అందినప్పుడే సార్ధ కత ఉంటుందన్నారు. పబ్బతి శ్రీకృష్ణ ఆలోచనలు పరిశోధనలు ప్రస్తుత ఆధునిక సమాజానికి చాలా అవసరం అన్నారు. డాక్టర్ అంబేద్కర్ చూపించిన జ్ఞాన మార్గంలో సమతా సమాజ స్థాపన కోసం ఆయన స్ఫూర్తితో జీవన. పోరాటంలో మరింత పరిశోధన విజ్ఞానం సమాజానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత తరుణంలో విద్యార్థి యువత అంతా పబ్బతి శ్రీ కృష్ణను స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటపతి. తెలంగాణ నుంచి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు. మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నక్క దేవేందర్ రావు సీనియర్ జర్నలిస్టు ఉపేంద్ర,ఆల్ ఇండియా సమతా సైనిక దళ్ నాయకులు నాగర్ కర్నూలు పాలమూరు జిల్లాలకు చెందిన పలువురు కళాకారులు ఓయూకి చెందిన విద్యార్థి ఉద్యమ నాయకులు. మాల మాదిగ సంఘాల నాయకులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పబ్బతి శ్రీకృష్ణ సమాజానికి ఆదర్శం : తెలంగాణా రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ .చైర్మన్ బక్కిని వెంకటయ్య.




సైఫాబాద్ / మేజర్ న్యూస్: పబ్బతి శ్రీకృష్ణ సమాజ అభ్యున్నతికి చేస్తున్న సేవలు వేల కట్టలేనివని, తెలంగాణ, ఎస్సి, ఎస్టీ, కమిషన్ చైర్మన్, బక్కిని వెంకటయ్య కొనియాడారు. జెనెటిక్స్ విభాగంలో, ఓ.యూ నుండి, డాక్టరేట్ %ూాఎణ% సాధించిన పబ్బతి శ్రీకృష్ణను హైదరాబాద్ లోని శాంతి చక్ర అపార్ట్మెంట్ డాక్టర్ అంబేద్కర్ రిసొర్స్ కేంద్రం లో ఆయన సన్మానించిన అనంతరం మాట్లాడుతూ, సమాజం లోని సమస్యలపై పోరాటం చేస్తూ జనటిక్ విభాగం లో గుండె నెప్పి లాంటి గొప్ప అంశాలపైన పీహెచ్డీ చేయడం చాలా అద్భుతం అని అయన పేర్కొన్నారు. శ్రీకృష్ణ అంబేద్కర్ వాదాన్ని ఒక వైపు బతికిస్తూ సైన్స్ లో ఇలాంటి పరిశోధన చేయడం సమాజానికి ముక్యంగా దళిత బహుజన యువతకు ఆదర్శం అని వెంకటయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో

దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు. సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్,ప్రొపెసర్ వెంకటదాసు, రిటైర్ ప్రొఫెసర్ వెంకటరాజ్యం, సీనియర్ జర్నలిస్ట్ ఇంద్రవెల్లి రమేష్, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణా అధ్యక్షులు దాసరి లక్ష్మణ్, తార అధ్యక్షులు డాక్టర్ దాసరి రంగా, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ ను సాలువాలతో, పూల మాల లతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరు ప్రాంతం నుంచి పేద ఎస్సీ కుటుంబం నుంచి ఉన్నత చదువులు చదువుకొని యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన పబ్బతి శ్రీకృష్ణను వారు అభినందించారు. జెనెటిక్ సోఫారంలో దళితభట్లను చెందిన రీసెర్చ్ స్కాలర్లు చాలా తక్కువ మంది డాక్టరేట్ పూర్తి చేస్తారని అందులో పద్ధతి శ్రీకృష్ణ అగ్రగన్యు డని తెలియజేశారు. వీరి చేసిన పరిశోధన ఫలాలు సమాజానికి అందాలంటే ప్రభుత్వాలు డాక్టర్ పొందిన పరిశోధనలకు ప్రోత్సహించాలని వీరికి ఆర్థిక నిధులు సమకూర్చాలని యూనివర్సిటీలో అధ్యాపక ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పబ్బతి శ్రీకృష్ణ కేవలం తన వ్యక్తిగత చదువు మీద దృష్టి పెట్టకుండా సమస్త సమాజం యొక్క జీవన సామాజిక సమస్యలు పరిష్కారం కోసం. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం దళితుల ఐక్యత కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆలోచన విధానం వెలుగులో స్వర్గీయ పివి రావు గారి పోరాట స్ఫూర్తితో ప్రజలకు సేవా దృక్పథంతో ప్రస్తుతం పనిచేయడం అభినందనీయమన్నారు . ఇలాంటి మేధావుని శ్రీ పబ్బతి శ్రీకృష్ణ గారి తల్లి ఉషమ్మ గారు సమాజానికి మంచి సోషల్ రీసెర్చ్ పరిశోధకుడ్ని అందించారని కొనియాడారు. కేవలం యూనివర్సిటీలో డాక్టర్ పట్టాలు పొందినంత మాత్రాన ఉపయోగ ఉండదని వాటి ఫలాలు సమాజానికి ప్రజల జీవన ప్రమాణాల మెరుగు కోసం పరిశోధన ఫలాలు అందినప్పుడే సార్ధ కత ఉంటుందన్నారు. పబ్బతి శ్రీకృష్ణ ఆలోచనలు పరిశోధనలు ప్రస్తుత ఆధునిక సమాజానికి చాలా అవసరం అన్నారు డాక్టర్ అంబేద్కర్ చూపించిన జ్ఞాన మార్గంలో సమతా సమాజ స్థాపన కోసం ఆయన స్ఫూర్తితో జీవన. పోరాటంలో మరింత పరిశోధన విజ్ఞానం సమాజానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత తరుణంలో విద్యార్థి యువత అంతా పబ్బతి శ్రీ కృష్ణను స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటదాస్ . తెలంగాణ నుంచి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు. మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నక్క దేవేందర్ రావు సీనియర్ జర్నలిస్టు ఇంద్రవెల్లి రమేష్ గారు ఆర్గనైజర్ మాలమహానాడు సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సంకి ప్రసాద్ నాయకులు నాగర్ కర్నూలు పాలమూరు జిల్లాలకు చెందిన పలువురు కళాకారులు ఓయూకి చెందిన విద్యార్థి ఉద్యమ నాయకులు. మాల మాదిగ సంఘాల నాయకులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నలుగురు మహిళా ఇన్‌స్పెక్టర్లను ఎస్.హెచ్.ఓ.లుగా బదిలీ చే సిన నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ నలుగురు మహిళా ఇన్‌స్పెక్టర్లకు వివిధ పోలీస్ స్టేషన్లకు ఎస్.హెచ్.ఓ.గా బదిలీచేసి,అందరిని ఆశ్చర్యంలో ముంచేత్తారు. ఇన్‌స్పెక్టర్ జ్యోత్సనా తల్లోజును కాచిగూడ పి.ఎస్. ఎస్.హెచ్.ఓ.గా,ఇన్‌స్పెక్టర్ దోమాట దిబోరాను సెంట్రల్ జోన్ ఎస్.హెచ్.ఓ. డబ్ల్యు.పి.ఎస్.కు,చిట్టి బుర్రను సెక్రెటరియేట్ లేక్ పి.ఎస్.కు ఎస్.హెచ్.ఓ.గా,ఇన్‌స్పెక్టర్ పి. వెంకట లక్ష్మిని,నాంపల్లి ట్రాఫిక్ పి.ఎస్. ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేశారు. అదేవిధంగా కాచిగూడ పి.ఎస్. ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కె. చంద్రకుమార్‌ను,మెయిన్ పి.సి.ఆర్.కు,సెక్రెటరియేట్ (లేక్) పి.ఎస్. ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం. సత్యనారాయణను నల్లకుంట ట్రాఫిక్ ఎస్.హెచ్.ఓ.గా బదిలీ చేశారు.

## సైక్లింగ్ తో ఆరోగ్య సమస్యలు దూరం : ప్రొ. ఘంటా చక్రపాణి

**స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్సిటీలో “ఫిట్ ఇండియా” - “పింక్ సైక్లోథాన్” ర్యాలీ**






హైదరాబాద్, మేజర్ న్యూస్,(సిటీ ప్రతినిధి):మహిళలు క్రమం తప్పకుండా సైకిల్ తొక్కడం అలవాటు చేసుకుంటే శారీరకంగా ధృడంగా ఉండడమే కాకుండా ఆరోగ్యకరంగా ఉంటారని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర యువజన వ్యవహారాలు – క్రీడల మంత్రిత్వ శాఖ, యూజీసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న “ఫిట్ ఇండియా”లో “మహిళల క్రీడా వారోత్సవాల్లో” భాగంగా డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో “పింక్ సైక్లోథాన్” (సైకిల్ ర్యాలీ) ఆదివారం క్యాంపస్ లో నిర్వహించారు.

విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు ప్రత్యేకంగా సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలనా భవనం నుంచి ప్రారంభమైన ర్యాలీ సైన్స్ బ్లాక్ మీదగా అకాడమిక్ భవనం నుంచి అంబేద్కర్ విగ్రహం, రోడ్ నెంబర్ 45 లోని ప్రధాన గేటు వరకు వెళ్లి, తిరిగి పరిపాలనా భవనం వరకు ర్యాలీ జరిగింది. వందకు పైగా విద్యార్థినులు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న అందరికీ ప్రత్యేక సర్టిఫికెట్స్ అందించనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి. పుష్పా చక్రపాణి, యూజీసీ %–% డెబ్ డైరెక్టర్ ప్రొ. పల్లవీ కాబ్డే,విశ్వవిద్యాలయ మహిళా విభాగ ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొ. మేరీ సునంద,డా. ఎన్.రజనీ, డా. కె.శ్రీదేవి ఇతర మహిళా ఉద్యోగులు సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేసినప్పటికి కార్యక్రమాకు దూరం పెట్టడం బాధాకరం



★ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రామ్ గోవర్ధన్ రెడ్డి

దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 09)ః కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేసినప్పటికి కార్యక్రమాకు దూరం పెట్టడం బాధాకరం అని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రామ్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గుండాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలో శంకుస్థాపన కార్యక్రమానికి తనకు సమాచార ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం గత ఐదు సంవత్సరాల నుంచి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారపక్షంతో పోట్లాడి డాక్టర్ టి.రామోహన్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసి పార్టీ సభ్యత్వ కార్యక్రమాల్లో,ఓటర్ ఐడి నమోదు కార్యక్రమంలోపల స్వయంగా పాల్గొని 500కు పైగా సభ్యత్వాలు చేసి నా యొక్క స్వగ్రామమైన గుండాలలో 200 పైగా ఓటర్ ఐడి లను స్వయంగా అప్లై చేసి గెలుపు లోపల నా వంతు కృషి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించకుండా దూరం పెడుతున్నారన్నారు. మండల అధ్యక్షులు, మా గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిసి తనను అవమానిస్తున్నారని తెలిపారు.

# ఎక్సైజ్ పోలీసులు హాస్టల్ నిర్వాహకుడి ఘరణ - ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 09) : ఓ కన్వెన్షన్ హాల్ వద్ద టపాసులు పేల్చిన ఘటనలో హాస్టల్ నిర్వాహకుడు, ఎక్సైజ్ పోలీసులకు ఘర్షణ జరిగి ఒకరిపై ఒకరు పోచారం ఐటీ కారిడార్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదులు చేసిన సంఘటన శనివారం రాత్రి జరిగింది. ఎక్సైజ్ పోలీసులు, హాస్టల్ నిర్వాహకుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...పోచారం మున్సిపాలిటీ వెంకటాద్రి టౌన్ షిప్ లోని సీబీసీ కన్వెన్షన్ హాల్‌లో ఎక్సైజ్ పోలీసుల అనుమతితో శనివారం రాత్రి మందు పార్టీ జరిగింది. రాత్రి 8.30 గంటలకు సీబీసీ కన్వెన్షన్‌లో ఒక్కసారిగా పెద్ద శబ్దంతో టపాసులు పేల్చారు. దీంతో పక్కనే ఉన్న బాలికల హాస్టల్ లోకి టపాసులు దూసుకు వెళ్లి పేలుడు జరిగింది. టపాసుల శబ్దానికి విద్యార్థినులు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న హాస్టల్ నిర్వాహకుడు ఆరుట్ల రాజిరెడ్డి కన్వెన్షన్ హాల్లోకి వెళ్లి టపాసులు కాల్చవద్దని హెచ్చరించారు. అయినా వినకుండా మరల కాల్చడంతో వారితో గొడవకు దిగాడు. అప్పుడే మద్యం పార్టీని పరిశీలించడానికి ఘట్‌కేసర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రవి సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. మందు పార్టీ నిర్వాహకులతో హాస్టల్ నిర్వాహకుడు రాజిరెడ్డి గొడవ పడుతుండగా విషయం తెలుసుకునేందుకు ప్రయత్నించారు. దీంతో ఆవేశానికి గురైన హాస్టల్ నిర్వహకుడు పోలీసులపై దురుసుగా మాట్లాడుతూ గొడవకు దిగాడు. ఇన్స్పెక్టర్ రవి వెంట ఉన్న సిబ్బంది అతన్ని పోలీసు కార్‌లో ఎక్కించగా అక్కడికి చేరుకున్న విద్యార్థినులు తమ హాస్టల్ యజమానిని ఎందుకు తరలిస్తున్నారని, టపాసులు పేల్చడం వల్ల తాము భయభ్రాంతులకు గురైనమని వారిని ప్రశ్నించకుండా యజమానిపై ఎందుకు చర్యలు తీసుకుంటున్నారని అక్కడే బైఠాయించి ఆంధోళనకు దిగారు. దీంతో హాస్టల్ నిర్వాహకున్ని వదిలిపెట్టి వెళ్లారు. అనంతరం ఎక్సైజ్ పోలీసులు హాస్టల్ నిర్వాహకుడు రాజిరెడ్డిలు ఒకరిపై ఒకరు పోచారం ఐటీసీ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్నారు. ఈ మేరకు దర్యాప్తు జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# క్రమశిక్షణకు మారుపేరు పాపారాయ విద్యానికేతన్ పాఠశాల : డైరెక్టర్ కే.రామేశ్వర్ రెడ్డి

**- పాపారాయ విద్యానికేతన్ పాఠశాల ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పింది : డైరెక్టర్ నరసింహులు గౌడ్**

**- విద్యార్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించేవరకు శ్రమించాలి : సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ**

**- ఘనంగా పీవీ పాఠశాల 28వ వార్షికోత్సవ వేడుకలు**

మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 9) :క్రమశిక్షణకు మారుపేరు పాపారాయ విద్యానికేతన్ పాఠశాల అని ఆ పాఠశాల డైరెక్టర్ కే.రామేశ్వర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ పట్టణంలోని 21వ వార్డులో ఉన్న పాపారాయ విద్యానికేతన్ పాఠశాలలో శనివారం పాఠశాల 28వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మాజీ పురపాలక సంఘం చైర్మన్ మర్రి దీపిక నర్సింహా రెడ్డి, బీజేపీ మేడ్చల్ పురపాలక సంఘం మహిళా అధ్యక్షురాలు, మాజీ జడ్పీటీసీ జేకే శైలజహరినాథ్, మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా మేడ్చల్ పట్టణంలో పాపారాయ విద్యానికేతన్ పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు మంచి మంచి హోదాలలో ఉద్యోగాలు సంపాదించారన్నారు. విద్యార్థుల క్రమశిక్షణకు మారుపేరుగా పాపారాయ విద్యానికేతన్ పాఠశాల నిలుస్తుందని తెలిపారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ మాట్లాడుతు విద్యార్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించేవరకు విశ్రమించవద్దని సూచించారు. ప్రస్తుత సమాజంలో పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యలపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ



కార్యక్రమంలో మేడ్చల్ పురపాలక సంఘం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్, మాజీ కోఆప్షన్ సభ్యురాలు గీతామధుకర్, ఎస్సీ సెల్ ఏ బ్లాక్ అధ్యక్షులు పానుగంటి మహేష్, మేడ్చల్ మండల ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు పి.గిరిబాబు, ప్రధాన కార్యదర్శి సామ రాధాకృష్ణ, లక్ష్మమ్మ స్మారక విద్యాలయం ప్రిన్సిపాల్ డి.మహేష్, ట్రెజరర్ రమేష్, పాండు, ఆంజనేయులు, రాజేందర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ అనితప్రియ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి జ్ఞాపకాలు మరువలేనివి : పూర్వ విద్యార్థి లక్ష్మణరావు

**- ఘనంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**




మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 9) :మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1974–75 సంవత్సరం పదవ తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులు గోల్డెన్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు విద్యాబోధన చెప్పిన ఉపాధ్యాయులు, గత విద్యార్థులు ఒకేచోట చేరి ఆనాటి మధుర జ్ఞాపకాలను, అనుభవాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయుల చేతుల మీదుగా పూర్వ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఉపాధ్యాయులు లింగారెడ్డి, మల్లారెడ్డి, యాదగిరి, స్వామి, ప్రభాకర్ రెడ్డిలకు పూలబొకేలు అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలురన్నత పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయంగా రూ. లక్ష చెక్కును ఇన్చార్జి ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లక్ష్మణరావు, అరుణ, నాగేశ్వర్ రావు, సత్యనారాయణ రెడ్డి, నరహరి తదితరులు పాల్గొన్నారు.

# షామీర్‌పేటలో 24 టన్నుల అక్రమ పీడీఎస్ బియ్యం పట్టివేత




షామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 09)ః షామీర్‌పేటలోని ఓఆర్‌ఆర్ రోటరీ వన్ వద్ద వాహన తనిఖీల్లో భాగంగా పోలీసులు 24 టన్నుల అక్రమ ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యాన్ని పట్టుకున్నారు. ఉదయం 08:00 గంటలకు, పోలీసులు అశోక్ లేలాండ్ వాహనం (ఏపీ 23 యూ 5899)ను ఆపి తనిఖీ చేయగా, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అవుతుందని నిర్ధారించారు. డ్రైవర్ ఎస్ కే సర్దార్ (44), క్లీనర్ చంద్రము (50) లను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. విచారణలో వారు, ఈ బియ్యాన్ని తమ ఓనర్ మహమ్మద్ మజార్ వద్ద అందుకుని, బలిజే మహేందర్ సూచనల మేరకు శశి కుమార్ (సిద్దిపేట)కు డెలివరీ చేయాల్సిందిగా అంగీకరించారు. షామీర్‌పేట ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ, అక్రమంగా రవాణా అవుతున్న పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని పంచుల సమక్షంలో పౌర సరఫరా విభాగానికి అప్పగించాం. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నాం అని తెలిపారు.

# వీధి నాటకాలు చరిత్రను నేర్పిస్తాయి



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 09)ః వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి పెద్ద తండాలో భక్త సిరియాల వీధి నాటకం మూడు రాత్రులుగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్త సిరియాల వీధి నాటకం శనివారం చివరి రోజు కావడంతో నాటకంలో పాత్రధారులు, కళాకారులను కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి, రవి నాయక్, బోయ రవి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వీధి నాటకాలు ప్రాచీన కలలను గుర్తు చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంటయ్య, శంకర్ నాయక్, ,బోయ సాయిలు,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా హరిత సేన సభ్యురాలు నాయకపు మాధురి వెంకటేష్ ఆధ్వర్యంలో మహిళల చేత మొక్కను నాటించి మహిళా జాబ్ మేళా ప్రారంభించడం జరిగింది. కీసర కళ్యాణమండపంలో ఆదివారం జరిగిన జాబ్‌మేళాకు గ్రామానికి చెందిన యువతులు పెద్ద ఎత్తున్న హజరై విజయవంతం చేశారు...కీసర,మేజర్‌న్యూస్ః



# నేటి సమాజంలో మహిళలకు ధైర్య సాహసాలు అవసరం

★లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జిల్లెలగూడ లో ఘనంగా నిర్వహించిన స్పోర్ట్స్ మిట్ ఆరోహన్ 2025







బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 09): నేటి సమాజంలో మహిళలకు ధైర్య సాహసాలు అవసరమని, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జిల్లెల్లగూడ పాఠశాలలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ అరోహన్ 2025 లార్డ్స్ విద్యాసంస్థలు మొదలుకొని 20 సంవత్సరాలు ముగించుకున్న శుభ తరుణంలో లార్డ్స్ యాజమాన్యం చైర్మన్ సిద్ధాల బీరప్ప వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాసరెడ్డి లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత ఆధ్వర్యంలో ఒక నూతన కార్యక్రమం స్పోర్ట్స్ మిట్ ఆరోహన్ 2025 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లెజెండ్రీ సినిమా యాక్టర్ కరాటే గ్రాండ్ మాస్టర్ సుమన్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి సమాజంలో మహిళలకు ధైర్య సాహసాల అవసరమని వారిపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా యావత్ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. లార్డ్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ... 350 మంది విద్యార్థులతో మొదలైన లార్డ్స్ ప్రయాణం నేడు 10 బ్రాంచ్ లకు విస్తరించి 10,000 మంది మధ్యతరగతి విద్యార్థులకు మంచి విద్యను అందిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ విజయానికి కారణమైన తల్లిదండ్రులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. లార్డ్స్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. లార్డ్స్ పాఠశాలలో ఉన్నతమైన విద్యతో పాటు మంచి క్రమశిక్షణ కలిగిన ఆటపాటలు కరాటే కాలిగ్రఫీ లాంటి శిక్షణలు కూడ పిల్లలకు అందిస్తున్నామని తెలిపారు. లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత మాట్లాడుతూ...పాఠశాలలోని విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో పాటు మంచి నడవడి అవసరమని ప్రతి రంగాలలో పోటీపడే తత్వం పెంపొందడానికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మాజీ కార్పొరేటర్ విద్యాసంస్థలో చదువుకుంటున్న విద్యార్థులు గొప్ప గొప్ప స్థానాల్లో ఉన్నారని కొనియాడారు. వారు కూడ లార్డ్స్ విద్యార్థి అయినందుకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ దుర్గా డీప్లాల్ చౌహాన్, సిద్ధాలు లావణ్య బీరప్ప, వివిధ వార్డులకు చెందిన ఎక్స్ కార్పొరేటర్లు సిద్దాల పద్మ అంజయ్య, ధనలక్ష్మి రాజకుమార్, సిద్దాల మౌనిక శ్రీశైలం, పోరెడ్డి పద్మ భాస్కర్ రెడ్డి, ఆర్కాల భూపాల్ రెడ్డి, ఇంద్రావత్ రవి నాయక్, బచ్చగొని పద్మ నరసింహ యాదవ్, రేఖా లక్ష్మణ్ ముదిరాజ్, కొంద్ర గౌరీ శంకర్, మేకల విజయలక్ష్మి రవీందర్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి,చల్లా కవితా బాల్రెడ్డి, సిద్ధల ఆండాళ్, బాలప్ప స్కౌట్ సెండ్ గైడ్స్ ట్రైనర్ జ్ఞానోదయ స్కూల్ కరస్పాండెంట్ కరస్పాండెంట్ భవిష్య స్కూల్ కరెస్పాండెంట్ అక్కి ఈశ్వర్ గౌడ్ లార్డ్స్ స్కూల్ నుండి అండర్ 17 ఎస్జీఎఫ్ క్రికెట్ టోర్నమెంట్ ఆడిన అక్కి ఆశ్రిత తల్లిదండ్రులు గోపాల్ లాడ్ స్కూల్ డీన్ సతీష్ కుమార్ జిల్లెలగూడ స్కూలు ప్రిన్సిపల్ మరియన్ అన్ని బ్రాంచ్ల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయులుకు 'సూర్య'దినపత్రిక అండ

చికిత్స కోసం రూ. 10వేలు అందజేత



కొందుర్గు, మేజర్ న్యూస్ ( మర్చి 09) : కష్టజీవికి.. తీరని కష్టం అని సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి దాతలు స్పందించి రూ.10 వేలు అందజేసి మానవత దృక్పథాన్ని చాటారు. మానవసేవే మాదవసేవ అన్న మాటను నిజం చేశారు. కూలి పని చేస్తుండగా ప్రమదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి కాళ్ళు చేతులు కోల్పోయిన ఆంజనేయులు కుటుంబాన్ని ఆదుకోవాలని సూర్య దినపత్రిక ద్వారా పాఠకులను ఆర్థిక సహాయం కోరుతూ ఇటివల కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన పలువురు సూర్య దినపత్రిక విలేఖరి పంబల్ల వెంకటయ్య స్నేహితులు స్పందించి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆంజనేయులు భార్య నవనీతకు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు కుటుంబ సభ్యులు సూర్య దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పొట్ట కూటి కోసం కూలి పనులకు వెళ్ళి ప్రమాద బారిన పడడంతో మా కుటుంబం చిన్నబిన్నం అయిందని ఎవరైనా దాతలు స్పందించి ఆర్థిక సహాయం అందించాలని ఆంజనేయులు భార్య కోరింది.

# పద్మ శ్రీ హిల్స్ కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్

– అధికారులతో చర్చించిన బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 09): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పద్మశ్రీ హిల్స్ కాలనీలో ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కారానికి రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. పద్మశ్రీ హిల్స్‌కాలనీకి నీరు అందించాలని ప్రజలు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ వెంటనే అధికారులతో మాట్లాడారు. కాలనీవాసులతో వారం రోజుల్లో మంచినీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. దీంతో కాలనీవాసులు ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ జ్ఞాన వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ నూతన కార్యవర్గం ఎన్నిక



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 09): గంధంగూడ గ్రామంలో సాకర గుట్టపై ఉన్న శ్రీ జ్ఞాన వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ నూతన ట్రస్ట్ కార్యవర్గంలో చైర్మెన్‌గా ఎస్.రామచంద్రయ్య, వైస్ చైర్మెన్‌లుగా ఎన్.లక్ష్మారెడ్డి, వై.మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి గూడెపు రాఘవులు, కోశాధికారి సుబ్బారావు, సంయుక్త కార్యదర్శి స్వర్ణ, సుగుణ, మణిధర శర్మ, నిర్వాహణ కార్యదర్శులుగా ఎస్.రాజశేఖర్, పి.కార్తీక్, సాంస్కృతిక కార్యదర్శులుగా ప్రసన్నకుమారి, దాగర్ గూడెపు రామారావు, ప్రచార కార్యదర్శిగా మల్లికార్జున యాదవ్, ప్రధాన సలహదారులుగా బీ.నారాయణరావు, ఇమ్మడి కిరణ్, ఆర్.తిరుపతి ఎన్నికయ్యారు. వీళ్లంతా ఆలయంను ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేర్చాలని ప్రజలకు నీతి నిజాయితీ న్యాయం, ధర్మం భక్తి అనే పంచసూత్రాలను అవలంభించి ప్రజలకు మార్గదర్శకులుగా నిలుస్తారని తెలిపారు.

# 31వ డివిజన్ గ్రీన్ రీచ్ కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

★మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బడంగ్పేట్ మాజీ మేయర్ పారిజాత రెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 09): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31 డివిజన్ గ్రీన్ రిచ్ కాలనీలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాతా నరసింహారెడ్డి నాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రపంచంలోని చాలా దేశాలు విద్యలో సమానత్వాన్ని సాధించాయి. మహిళలు అన్ని రంగాలలో ముందంజ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐలను గ్రీన్ రీచ్ కాలనీ మహిళలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు బి ప్రియాంక, ఎం. మౌనిక, ఓకే టీవీ ఎం డి జర్నలిస్టు జి. శ్రావ్య, కాలనీ మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం: మస్నా రవికుమార్




జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్09):అఖిలభారత పద్మశాలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని శ్రీరామ కాలనీ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పరస్పర పొదుపు సంఘం అధ్యక్షులు మసున రవికుమార్ పేర్కొన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించిన అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభలో రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలీలకు అండగా నిలుస్తూ, 33 కోట్ల చేనేత రుణాలు మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ, పద్మశాలి కుల బాంధవుల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అఖిలభారత పద్మశాలి మహాసభ ఎనిమిదవ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలకు విచ్చేసి, సభను విజయవంతం చేసిన తెలంగాణ పద్మశాలియుల కుల బాంధవులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రాబోయే రోజులలో పద్మశాలీల కుల బాంధవుల సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా పద్మశాలి కుల బాంధవులందరూ కృషి చేయాలని కోరారు.

# భర్త కనిపించడం లేదని పోలీసులను ఆశ్రయించిన భార్య



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 09): మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి గ్రామానికి చెందిన పి. మహేశ్వరి తనభర్త కనిపించకుండ పోయాడని ఆదివారం మాడ్గుల పోలీస్‌స్టేషన్‌లోఫిర్యాదుచేసినట్లు సి.ఐ వేణుగోపాల్‌రావు తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల మేరకు పాత బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మహేశ్వరికి, చంద్రాయన్‌పల్లి గ్రామానికి చెందిన పి. శ్రీను అనేవ్యక్తితో 2018 సంవత్సరంలో వివాహం కాగా శ్రీను గత యేడాది దసరా పండుగ అనంతరం ఉపాధి నిమిత్తం హైద్రాబాద్ వెళ్ళివస్తానని ఇంట్లో చెప్పి వెళ్ళి నేటికి తిరిగిరాలేదని, అతనికి ఫోన్ చేస్తే ఫోన్ కూడ కలువడం లేదని, తనభర్త ఆచూకి కనుకునేందుకు తగిన చర్యలు చేపట్టాలని మహేశ్వరి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు సి.ఐ వివరించారు. ఈ మేరకు వ్యక్తి మిస్సింగ్ కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ వేణుగోపాల్‌రావు తెలిపారు.

# దిగుబడి తగ్గింది ,. ధర పెరిగింది...

**▶▶ గత రెండేళ్లుగ్గా రూ.600 నుండి రూ.1200 క్వింటాళ్లు విక్రయాలు ▶▶ నేడు మార్కెట్లో రూ.2500 నుండి రూ.2800 అమ్మకాలు ▶▶ మార్కెట్ లేక హైద్రాబాద్ మలక్‌పేటకు తరలింపు**



పెద్దేముల్ మండలంలో పండించిన పంటను శుద్ధి చేస్తున్న కులీలు.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 09):గత రెండేళ్లుగా పంట చేతికి వచ్చె సరికి ధరలు ఆమాతం పడిపోయాయి. ఉల్లి నారుకు వేచించిన డబ్బులు కూడ రాని పరిస్థితి రైతన్నలుకు ఎదురైంది. ఈ ఏడాది సాగు తగ్గి దిగుబడి తగ్గడంతో మార్కెట్లో ఉల్లి ధరలు రెండితలు పెరిగాయి. ప్రస్తుతం మార్కెట్లో కిలో తెల్ల ఉల్లి గడ్డ రూ.45 నుండి రూ.50కిలో పలుకుతుంది. దీంతో రైతులు పంట సాగుచేయని సమయంలో ధర పెరుగడంతో మా అదృష్టం అని భావిస్తున్నారు.గత ఏడాది ధరలు, పంట సాగుతో పోలిస్తే చాల వ్యత్యాసం ఉందని పెద్దేముల్ మండలంలోని గిర్మాపూర్, జైరాంతండా, గాజీపూర్‌తో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. గత రెండేళ్లు ధర లేక ట్రాక్టర్, ఎడ్ల బండ్ల పై ఉల్లి పంటను వేసుకోని ఇంటింటికి వెళ్లి విక్రయాలు చేస్తే, ఈ ఏడాది దిగుబడి తగ్గడంతో వ్యాపారస్థులు పంట పోలాల వద్దకు వచ్చి విక్రయాలు చేస్తున్నారని పలు గ్రామాల రైతులు అంటున్నారు.ప్రతి సంవత్సరం పెద్దేముల్ మండలంలోని హన్మాపూర్, గిర్మాపూర్, గొట్లపల్లి, ఇందూరు, ఆత్కూర్, పెద్దేముల్, తింసాన్‌పల్లి, రుద్రారం, గోపాల్‌పూర్, నాగులపల్లి, తట్టెపల్లి, బండమీదిపల్లితో పాటు పలు గ్రామాలల్లో రైతులు సుమారు 400 నుండి 500ల ఉకరాల వరకు ఉల్లి పంటను సాగుచేసేది. ఈ ఏడాది సుమారు 300 ఎకరాలకు పైగా పంట సాగు చేసిన దిగుబడి తగ్గడంతో పంటకు భలే డిమాండ్ ఉందని రైతులు అంటున్నారు. ప్రస్తుతం రైతులు పండించిన పంటను ఇక్కడ మార్కెట్ లేక హైద్రాబాద్ మలక్‌పేటకు తరలించి పంటను విక్రయాలు చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో రూ.2500 నుండి రూ.2800ల వరకు ధర పలుకుతుందని రైతులు చెబుతున్నారు.అంతేగాకుండా గత రెండేళ్లుగా పంట చేతికి వచ్చె సమయంలో తెగుల్లు సోకి పంటలు పూర్తిగ పాడయ్యాయని, కొన్ని సమయాల్లో పెట్టిన పెట్టుబడులు వచ్చె పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు.కనీసం రైతులు పండించిన పంటలను కూడ చుసేవారు లేరని అంటున్నారు. మండలంలో అగ్రికల్చర్ అధికారులు ఉన్నా, వారు ఎక్కడ ఉంటారు ... ఎప్పుడు వస్తారో కూడ తెలియని పరిస్థితి ఉందని పలు గ్రామాల రైతులు మండిపతున్నారు.పంటకు తెగుల్లు సోకి సమయంలో ఎరువుల దుఖాణాల యజమానులు చెప్పిందే వేధం అంటు మందులు పిచికారి చేయటం జరుగుతుందని చెబుతున్నారు.దీంతో ఏటా సక్రమంగా దిగుబడి కూడ రావడం లేదని అంటున్నారు. ఎకరా పోలంలో సుమారు రూ.50వేల నుండి రూ.60వేలు ఖర్చు పెడితే దిగుబడి సుమారు 150 క్వింటాళ్ల వరకు దిగుబడి రావాలని, ప్రస్తుతం ఎకరాకు 60 క్వింటాళ్ల దిగుబడి రావడం లేదని రైతులు వాపోతున్నారు. ఏటా పెరుగుతున్న కూలీలు, ఎరువులు, పిచికారి చేసి మందుల ధరలకు రూ.4వేల కు క్వింటాళ్లు పలికితే ఆరు కాలం చేసిన కష్టంకు లాభం ఉంటుందని పలు గ్రామాల రైతులు అంటున్నారు. ఇప్పటి కైన పాలకులు, సంబందిత అధికారులు స్పందించి అగ్రికల్చర్ అధికారులు అందుబాటుల్లో ఉండేల చుడాలని పలు గ్రామాల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేయాలిఃరాంరెడ్డి, రైతు గిర్మాపూర్



రాంరెడ్డి రైతు గిర్మాపూర్.

తాండూరు, వికారాబాద్ మార్కెట్లో ఉల్లి పంటను కొనుగోలు చేయడంతో పాటు కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేయాలి .ఇక్కడ సమీపంలో లేక రైతులు పండించిన ఉల్లి పంటలను ఎప్పటి అప్పుడు విక్రయాలు చేస్తున్నారు. రైతులు విక్రయాలు చేసిన వెంటనే ధరలు భగ్గ మంటున్నాయి.దీంతో రైతులకు ఏలాంటి లాభం లేదు. ఆరు కాలం కష్టం చేసిన దళారుల చేతిల్లో పెట్ట వలసి వస్తుంది.ప్రభుత్వం వెంటనే రైతులకు సదుపాయాలు కల్పించాలి.అప్పుడే పంటలు సాగు చేసిన రైతులకు లాభాలు చేకురుతాయి.

### దిగుబడి ఘనంగా తగ్గిందిఃఎర్ర బాలప్ప,రైతు పెద్దేముల్




బాలప్ప రైతు పెద్దేముల్.

గత ఏడాదికి పోలిస్తే ఈ ఏడాది ఉల్లి పంట దిగుబడి ఘనంగా తగ్గింది. పెట్టుబడులు మాత్రం రెండింతలు పెరిగాయి.గతంలో ఉల్లి గింజలు రూ.300 నుండి రూ.400 కిలో అందుబాటుల్లో ఉండేది. నేడు రూ.500 నుండి రూ.800లకు కిలో పలకిన నాణ్యమైన విత్తనాలు దొరకడం లేదు. ప్రభుత్వం ఉల్లి రైతులకు సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలు పంపిని చేయాలి.అంతేగాకుండా పంటకు గిట్టు బాటు ధరలు కూడ కల్పించాలి.అప్పుడే రైతుకు సరైన న్యాయం జరుగుతుంది.

## యాదవ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక




బొంరాస్‌పేట్, మార్చి 9 (మేజర్‌న్యూస్): దుద్యాల మండలంలోని గౌరారంలో ఆదివారం యాదవ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా దశరథ్, ఉపాధ్యక్షులుగా అనంతయ్య, హన్మంతు, కోషాధికారిగా మొగులయ్య, కార్యదర్శులుగా నర్సిములు, ఆంజనేయులు, గౌరవ అధ్యక్షుడిగా ఆంజనేయులుతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యాదవులు అన్నీ రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి.రాఘవేందర్‌యాదవ్, మండల అధ్యక్షుడు కే.నర్సిములుయాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌యాదవ్, ఉపాధ్యక్షుడు నర్సిములుయాదవ్, అంజిలయ్యయాదవ్, వెంకటయ్యయాదవ్ పాల్గొన్నారు.

## వైభవంగా రుక్మిణి పాండురంగ స్వామి కళ్యాణం



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 08)ః కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ పంచాయతీలో శ్రీ రుక్మిణీ పాండురంగ స్వామి ఆలయ 22వ వార్షిక మహోత్సవం సందర్భంగా ఆదివారం ఉత్సవ కమిటీ అధ్యక్షులు కరణం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు.అనంతరం స్వామివారికి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు కుర్వ లక్ష్మమ్మ కుర్వ వెంకటయ్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు, శ్రీ రామలింగ స్వామి భజన మండలి బృందం, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సర్కార్ ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ తర్వాతే గ్రూప్స్ ఫలితాలను సర్కార్ విడుదల చేయాలి

**▶▶ కీసరలో నిరసన వ్యక్తం చేసిన మండల ఎంఆర్‌పిఎస్ నేతలు ▶▶ నేటి నుండి గ్రామగ్రామాన నిరాహార దీక్షలకు పిలుపునిచ్చిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**



కీసర,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర ప్రభుత్వం ఎస్సి ఎబిసిడి వర్గీకరణ పూర్తిస్థాయిలో చేయకుండా గ్రూప్ పరీక్షల ఫలితాలు విడుదల చేస్తుండటం సరైన పద్ధతి కాదని హెచ్చరిస్తూ కీసర మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు మంచాల మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో కీసర అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలుపడం జరిగింది. ఎంఆర్‌పిఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ సూచనల మేరకు ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రూప్ పరిక్ష ఫలితాల విషయంలో తీసుకున్న నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకొని మాదిగలు, ఉప కులాల జనాభా నిష్పతిని పరిగణలోకి తీసుకున్న తర్వాతే ఫలితాలు విడుదల చేయాలని లేదంటే మాదిగల పోరాటం మరింత ఉధృతం అవుతుందని కాంగ్రెస్ సర్కార్ ను హెచ్చరించారు. జిల్లా నాయకత్వం ఆదేశాల మేరకు సోమవారం నుండి కీసర మండలంలోని అన్ని గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎబిసిడి వర్గీకరణ, ఉద్యోగ నియమకాల విషయంలో వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ నిరసనలు, దీక్షలు చేపటడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కీసర మండల ఎంఆర్‌పిఎస్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్ మాదిగ, ఉపాధ్యక్షులు కంచమీది సంతోష్ మాదిగ, తుడుం శ్రీనివాస్ మాదిగ, తుడుం బాల్ రాజ్ మాదిగ, మండల మహిళ అధ్యక్షురాలు నాగయ్యపల్లి సుజాత శ్రీనివాస్ మాదిగ, మాజీ ఎంపీపీ రామారం సుజాత మాదిగ, మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్ మాదిగ, కీసర గ్రామశాఖ ఇంచార్జి శీలం మల్లేష్ మాదిగ, కీసర అధ్యక్షుడు కుంటోళ్ల విజయ్ మాదిగ, రాంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు బందెల పరమేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి మంచాల నర్సింగ్ రావు మాదిగ, చిర్యాల్ గ్రామశాఖ అధ్యక్షుడు బండారి నర్సింగ్ రావు మాదిగ, బక్కని కిరణ్ మాదిగ, సీనియర్ నాయకులు కట్ట శంకరయ్య మాదిగ, బంటు శ్రీనివాస్ మాదిగ, పుంద్రు రాకేష్ మాదిగ, పొడవోల రవి మాదిగ, చినింగని సుధాకర్ మాదిగ, టీచర్ భిక్షపతి మాదిగ, నిరుడు మధుబాబు మాదిగ, తుడుం కిషోర్ మాదిగ, గంగి సుధాకర్ మాదిగ, పలువురు పాల్గొన్నారు.




## పరిగిలో ప్రారంభమైన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు**



పరిగి,మేజర్ న్యూస్ (మార్చి 09)ఃపరిగి పట్టణంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం 38వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటిరోజు వేదస్వస్తి, మహాగణపతి పూజ,విశ్వక్సేన పూజ,పుణ్యాహవచనం,స్వామి వారికి అభిషేకం,ధ్వజరోహణం,పంచగవ్యపాశణం, గోవుపూజ,మృత్యుగ్రహణం,అంకుర్వాణం, దీక్షాధారణం, బుత్వాగ్వణం, అగ్నిప్రతిష్ఠ,అవా హిత భగవద్గీతాహవనం హోమం మండప అరాధనులు,పూజలు గోమాలు,హారతి, మంత్రపుష్పం,తీర్థప్రసాద గోష్ఠి పూజా, సుదర్శనయాగం, సాయంకాల హోమాలు,పూజ కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో ఆదివారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి, ఉమారెడ్డి దంపతులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# విద్యా రంగానికి బడ్జెట్లో 30% నిధులు కెటాయించాలి



- విద్యారంగ అభివృద్ధితోనే ఫాసిజాన్ని నిరోధించగలం.
- సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ.
- ఐక్య ఉద్యమాలతో విద్యారంగాన్ని కాపాడుకుందాం.
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్.

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయె బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కెటాయించాలని ఆదివారం హిమాయత్ నగర్, రాజ్ బహదూర్ హాల్ యందు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశానికి ముఖ్య అథితిగా సెంట్రల్ యూనివర్సిటీ ప్రొ. లక్ష్మినారాయణ హాజరయ్యారు, వారితో పాటు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా లక్ష్మినారాయణ గారు మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కెటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజం ముందుకు వెళ్ళాలంటే విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం వుందని అన్నారు. ధనిక రాష్ట్రంగా చెప్పుకునే తెలంగాణ, విద్యారంగంలో చివరి స్థానంలో వుందని తెలిపారు. ప్రజా పాలకులమని అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, గత పాలకుల మాదిరిగా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయొద్దని హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల మూసివేతను నిలిపివేసి,మౌళిక సౌకర్యాలు పెంపొందించాలన్నారు. ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. రానున్న బడ్జెట్లో విద్యా రంగానికి అధిక నిధులు కెటాయించి, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్. మూర్తి మాట్లాడుతూ... తెలంగాణలో నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని అన్నారు. ఎస్ టి యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించి, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ.. పాలక ప్రభుత్వాలు విద్యావ్యవస్థలో ఉన్న లోపాలను సరిచేయకుండా ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నారు. పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అనేక విద్యారంగ సమస్యలు ఉన్నవి, సమస్యలు పట్టించుకోవడంలో కాంగ్రెస్ పాలకులకు చిత్తశుద్ధి లేదన్నారు. పి డి ఎస్ యు (జార్జిరెడ్డి) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేయకుండా, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నదని ఆరోపించారు. పి డి ఎస్ యు (విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి విజయ్ కన్నా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసింది. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తరహాలో వ్యవహరిస్తున్నదని ఎద్దేవ చేసారు. సమావేశంలో ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రానున్న బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోతే, అన్ని వర్గాల వారిని సమీకరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని తెలియజేయడం జరిగింది.

ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు గ్యార నరేష్, రఘురామ్ , రెహమాన్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినీకాంత్, ఎస్ టి యు నాయకులు శంకర్ , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సామిడి వంశీవర్ధన్ రెడ్డి, ఎండీ అన్వర్, రాష్ట్ర నాయకులు హరీశ్, అరుణ్, శ్రావణి , వెంకటేష్, అశ్విన్ , వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ మీర్పేట్ బ్రాంచి 12వ వార్షికోత్సవ వేడుకలు




బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 09): మీర్పేట్ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ బ్రాంచ్ లోని 12వ వార్శికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ పాఠశాలలో 12వ వార్షికోత్సవ స్కూల్ యజమాన్య కె. ఎస .వి సుధాకరు ఆధ్వర్యంలో ఘనంగా అంగరంగ వైభవంగా వార్షికోత్సవా ఉత్సాహాలు జరిగాయి. ఈ వేడుకలకి ముఖ్య అతిదిగా జిల్లా ఎక్స్ జెడ్పి చైర్మన్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్తలకు నీతి విలువలతో కూడిన ఉన్నత చదువులను సొంత ప్రోత్సాహంతో ముందుకు సాగాలని కోరారు.ముఖ్య అతిదితో పాటు విద్యా సంస్థల చైర్మెన్ కె ఎస్ వి సుదాకర్, డీన్ శ్రవణ్ కుమార్ రెడ్డి , డెరెక్టర్ సృజనీరెడ్డి వనస్థలిపురం ప్రినిపాల్ కే.సంత్ మాట్లాడుతూ... విద్యార్థులకు దిశా నిర్దిశ అలాగే సమయ స్ఫూర్తి తో మెలగాలని సూచించారు. అందురు విద్యార్దులు చాలా ఉత్సాహంగా 12వ వార్షికోత్సవ వేడుకులలో పాల్గొని వారి నృత్యాలు, స్కిప్టులు జనాలను ఆకట్టుకున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ యజమాన్యం ఉపాధ్యాయ ఉపాధ్యాయులు మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి మధురానగర్ లో శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...

## ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన జగదీశ్వర్ గౌడ్

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ సూచించారు. ప్రజలకు సేవచేయడంలో, సమాజ సేవలో శ్రీ కృష్ణా యూత్ ఎల్లప్పుడూ ముందడుగు వేస్తుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తమ అంతిమ లక్ష్యం అని, శ్రీ కృష్ణ యూత్ సభ్యులు ఎప్పుడూ ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు. శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మధుర నగర్ లో ఉచిత కంటి పరీక్షలు, వైద్యం, మందుల పంపిణీ నిర్వహించారు. ఈ క్యాంప్‌కు ముఖ్య అతిథిగా హాజరైన జగదీశ్వర్ గౌడ్ క్యాంపును ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు.రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. కుటుంబ పోషణలో భాగంగా రోజు కూలి పనులకు వెళ్లి సరైన ఆహారం లేక ఈ కాలుష్యం వలన రోగాల బారిన పడుతున్నారని, అలాంటి వారికి వెన్నుదన్నుగా శ్రీ కృష్ణా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా



వైద్య సేవలు అందించడం చాలా గొప్ప పరిణామం అని అన్నారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరూ మద్యపానానికి దూరంగా ఉండాలని చెడు అలవాట్లకు బానిసలు కాకుండా తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే స్పందిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ గౌడ్, యాదగిరి, శశాంక్ రావు, వెంకటేష్ గౌడ్, నర్సింగ్ రావు, మూర్తుజా, గోపాల్, సంగమేష్, నర్సింహ, దేవేందర్, కిరణ్, శివ, లడ్డు, సాయినాథ్, నవీన్, దిలీప్, చిన్న, సాయి, గిరి, రాకేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్త రావులకోళ్ల రాజు ఆత్మహత్య

## – దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పలువురు రాజకీయ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 09): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడి సోదరుడు హిమగిరినగర్ కాలనీ ఫేస్ 2 అధ్యక్షుడు సామాజిక కార్యకర్త రావులకోళ్ల రాజు ఆదివారం ఉదయం తన నివాసంలో ఆత్మహత్య చేసుకున్నారు. రావులకోళ్ల రాజు మృతికి పలు రాజకీయ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోమవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

# అఖిల భారత పద్మశాలి మహాసభకు తరలిన బీజేఎంసీ పద్మశాలి కులస్తులు





గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 09): నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న అఖిల భారత పద్మశాలి మహాసభకు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌కు చెందిన పద్మశాలి కులస్తులు బీజేఎంసీ పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ నేత ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బైక్ ర్యాలీతో బయలుదేరారు. ఈ సందర్భంగా అంకం శ్రీనివాస్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో బీజేఎంసీలో పద్మశాలి కులస్తులు ఐక్యతను చాటి చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాపోలు అశోక్ నేత, జక్క దుర్గేష్ నేత, గాజుల అనంతస్వామి, గద్దె శంకరయ్య, గాజుల రమేష్, సతీష్, అశోక్, దాసరి రమేష్, సందీప్, రెడ్డప్ప, నామాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మృతికి కారణమైన ముగ్గురి రిమాండ్

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 09)

ఆమనగల్లు మండలం పులిగోనిపల్లి తండాకు చెందిన బాణావత్ దేవి ని అవమానించి ఆత్మహత్యకు కారణమైన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పులుగోనిపల్లి తాండ కు చెందిన బుజ్జి కూతురు ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. ఆ వివాహానికి పక్కింటి వారైనా బాణావత్ దేవి వారి కుటుంబ సభ్యులే కారణమని తరచూ దూషిస్తూ అవమానించి, చిత్రహింసలకు గురి చేసినట్లు ఆయన వివరించారు. అందుకు మానసిక వేదనకు గురైన దేవి శుక్రవారం ఇంట్లో పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు చెప్పారు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆమె ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఆయన తెలిపారు. దేవీ మృతికి కారణమైన బుజ్జి, జెన్య, తార్యా లను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై చెప్పారు.

# కూలి డబ్బులకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 09):కూలి డబ్బులు తీసుకురావడానికి ఇంటి నుండి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం జల్ పల్లి మున్సిపాలిటీ, వాది యే ముస్తఫా ప్రాంతంలో నివాసం ఉంటున్న సమీనా భర్త ఇబ్రహీం (30) ఈ నెల 7న ఉదయం 7:30 గంటలకు తన స్నేహితుడు షబ్బీర్ నుండి కూలీ డబ్బులు తీసుకురావడానికి ఇబ్రహీం ఇంటి నుండి వెళ్ళాడు. కానీ అతను తన ఇంటికి ఇప్పటివరకు తిరిగి రాలేదు. దీంతో భార్య సమీనా తన భర్త స్నేహితుడిని అడగగా, తన భర్త ఇక్కడికి రాలేదని చెప్పాడు. తన భర్త గురించి ఆమె చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న అన్ని ప్రదేశాలలో వెతికిన ప్రయోజనం లేకపోవడంతో సమీనా తన భర్త ఆచూకీ కోసం పహాడీ షరీఫ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పెద్దేముల్ ఆంజనేయ స్వామి దేవాలయంలో ... ప్రతి ఆదివారం హన్‌మాన్ చాలీసా పారాయణం





పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 09): చిన్నారి బాలబాలికలల్లో భక్తి భావాలను అభివృద్ధి చేయాలనే అక్ష్యంతో విశ్వహిందు పరిషత్ ఏకల్ విద్యాలయ అధ్వర్యంలో ప్రతి ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో హన్‌మాన్ చాలీసా పారాయణం నేర్పించడం జరుగుతుందని హన్‌మాన్ దేవాలయ భక్తులు తెలియచేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సనాతన భారతీయ సంస్కృతిలో భాగమైన రామాయణం, భారతం , మహభారతం భగవద్గీత తదితర పవిత్ర గ్రంధాలపై అవగాహణ కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.బాల్య ధశ నుండే నైతిక, మానవీయ ,భక్తి , సేవ భావాలను నేర్పడం వలన పిల్లలు మంచి బాటల్లో సాగుతూ జీవితంలో మంచి బావాలతో పాటు దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు. పిల్లలకు ఇలాంటి కార్యక్రమాల వలన భాషపై పట్టు ఉచ్చారణలో స్పష్టత ఏర్పడుతుందని పలువురు తెలియచేశారు. అంతేగాకుండా చదువుల పట్ల కూడ శ్రద్ధ కలుగుతుందన్నారు.అందుకే పెద్దేముల్ మండలంలోని ఆంజనేయ దేవాలయంలో గత రెండు వారాల నుండి హన్‌మాన్‌చాలీసా పారయణం నేర్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు పాల్గోన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలువురు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రీటైడ్ ప్రధానోపాధ్యాయులు పూరుగూర్తి మోహన్‌రెడ్డి, సార విద్యాసాగర్, దాసరి నర్సిములు, వడ్ల రాములు , నల్ల వెంకటరెడ్డి , సార ఆశోక్ ,వడ్ల రాజు తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# రోడ్డు తవ్వకాల్లో పురాతన విగ్రహం లభ్యం

బొంరాస్‌పేట్, మార్చి 9 (మేజర్ న్యూస్): బొంరాస్‌పేట్ మండలంలోని ఎన్కేపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం సీసీ రోడ్డు వేసేందుకు జేసీబీ సహాయంతో చదును చేస్తుండగా ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో రోడ్డుపై పురాతన విగ్రహం లభ్యమైంది. దీంతో గ్రామస్థులు విగ్రహానికి జలాభిషేకంతో పూజలు నిర్వహించారు. పలువురు గ్రామ దేవత విగ్రహమని, మరి కొంత మంది ఆంజనేయస్వామి ప్రతిరూపమని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.

# నేడు మోమిన్ పేట్‌లో విద్యుత్ అంతరాయం



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 09): మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో నేడు విద్యుత్ అంతరాయం కలుగుతుందని మోమిన్ పేట్ మండల విద్యుత్ శాఖ అధికారి ఏఈ వెంకటేష్ తెలిపారు. మేక వనం పల్లి, మేక వనం పల్లి తండా, అమ్రది కలాన్, అమ్రాధి కుర్దు, పాత కోల్కుంద, రావుల పల్లి, బుర్గు పల్లి, కాస్లాబాద్, రాళ్ళ గుడుపల్లి, సోమ్లు నాయక్ తండా, లచ్చ నాయక్ తండా, మేట్య నాయక్ తండా, గోవిందా పూర్, మల్ల రెడ్డి గూడ, రాంనాథ్ గుడు పల్లి, మోరంగా పల్లి, దుర్గం చెరువు వేల్చల్, కేసరం, పల్లేగుట్ట తండా, ఇజ్రా చిట్టెం పల్లి, సయ్యద్ అలీ పూర్, ఎన్కెపల్లి గ్రామాలలో మధ్యానం 2.00 గం.ల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. ఈ విద్యుత్ వినియోగదారలు సహకరించాలన్నారు.

# మోమిన్ పేట్ నూతన సీఐగా జి. వెంకట్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 09): మోమిన్‌పేట్ నూతన సిఐగా జి వెంకట్ ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు మోమిన్ పెట్ సీఐగా పనిచేసిన సీఐ నవీన్ కుమార్ డిసిఆర్‌బి వికారాబాద్ కార్యాలయానికి బదిలీ కాగా ఆయన స్థానంలో ఐజి కార్యాలయం నుండి బదిలీపై వచ్చిన జి వెంకట్ మోమిన్ పెట్ సీఐగా బాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోమిన్ పెట్ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తారని తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్ ఉపవాస దీక్షలు



కొడంగల్, మార్చి 9 (మేజర్ న్యూస్): పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలను ముస్లింలు భక్తి శ్రద్ధలతో చేపడుతున్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ఉపవాస దీక్షలు చేపడుతూ మస్జీద్‌లలో దీక్షలు విరమిస్తున్నారు. నెల రోజుల పాటు తెల్లవారుజాము కంటే ముందే అన్న పానీయాలు స్వీకరించి, సూర్యాస్తమయం వరకు రోజు మొత్తంలో మంచి నీళ్లు సైతం తీసుకోకుండా ఉపవాస దీక్షలు కొనసాగిస్తారు. సాయంత్రం ఇఫ్తార్ సమయంలో మస్జీద్‌లలో ఉపవాస దీక్షలు విరమిస్తూ తరావీ నమాజ్ (ప్రత్యేక ప్రార్థనలు)లో పాల్గొంటారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కొడంగల్ పట్టణంలోని జామే, మక్కా, ఇబ్రహీమియా, మదర్సా అరబియా మస్జీద్‌లలో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.


# ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి

★ రూ. 5లక్షల యన్‌ఆర్‌ఈజీఎస్ సీసీ రోడ్డును ప్రారంభం చేసిన కాంగ్రెస్ నాయకుడు మల్లప్ప



పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 09): తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతుందని మాజీ సర్పంచ్ భర్త, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మల్లెశం అన్నారు. అదివారం పెద్దేముల్ మండల బండమీదిపల్లి గ్రామంలో రూ.5 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో మంజురైన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండమీదిపల్లి గ్రామానికి పెద్ద ఎత్తున ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మరిన్ని నిధులు మంజురు చేయడం జరుగుతుంద న్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హమి ప్రకారం గ్రామాలల్లో అభివృద్ధి పనులు దశల వారిగ పనులు చేయడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్యే ప్రత్యేక చోరువతో గ్రామాలు, పల్లెలు రూపురేఖలు మారబోతున్నాయన్నారు. మాట ఇస్తే తప్పకుండా పని చేసే నాయకుడు మన ఎమ్మెల్యే అన్నారు. పెద్దేముల్ మండలానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వార పెద్ద ఎత్తున నిధులు మంజురయ్యాయని తెలియచేశారు. జిల్లాలోని వెనుక బడిన తాండూరు ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పల్లెల్లో ఉన్న సమస్యలను ఒక దాని వెంబడి ఒకటి తీర్చటం జరుగుతుందన్నారు. ప్రతి పల్లెను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ప్రతి గ్రామంలో లక్షల రుపాయలతో సీసీ రోడ్లు పనులు ప్రారంభం అయ్యాయని తెలియచేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బెన్నూర్ రాములు, నత్తి పండరి , రాంచెందర్ , చిరంజీవి,మల్లెశం, పరమేశ్వర్, నరేష సంగప్ప, రాములుతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# వివాహాది కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పట్నం




కొడంగల్, మార్చి 9 (మేజర్‌న్యూస్): కొడంగల్ పట్టణంలోని రెడ్డి బసిరెడ్డి గార్డెన్‌లో ఆదివారం జరిగిన ఈనాడు విలేకరి అనంత ప్రసాద్ కూతురి వివాహానికి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను మాజీ ఎమ్మెల్యే పార్టీ నాయకులతో కలిసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్,మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, నాయకులు మధుయాదవ్, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పరిగి డీఎస్పీ శ్రీనివాస్




పరిగి, మేజర్ న్యూస్ (మార్చి 09):మదర్స్ ల్యాండ్ వెల్ఫేర్ సొసైటీ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై సంతోష్ కుమార్, ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయికుమార్, పరిగి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి జగన్. జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కాంత్ రెడ్డి. సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఘనముని శ్రీనివాస్,ఎజాస్, కార్యకర్త వెంకటస్వామి పాల్గొనడం జరిగింది.

# నూతన వధూవరులని ఆశీర్వదించిన దోమ మండల మాజీ సాగునీటి సంఘం మాజీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 09): దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామనికి చెందిన ఎరుపుల యాదయ్య తిమ్మాయిపల్లి ఎస్ జి గార్డెన్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దోమ మండల మాజీ సాగునీటి సంగం చైర్మన్ మధుసూదన్ రెడ్డి,దోమ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్, మాజీ ఎంపిటిసి విజయఆంజనేయులు , గ్రామ బి ఆర్‌ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రుక్మయ్య గౌడ్, ఎన్ కిష్టయ్య, ఎర్ర అంజయ్య, బి. బాలయ్య, ఎర్ర భీమయ్య, ఎం బిచ్చయ్య, పొట్ట సాయిలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం ఓల్డ్ విలేజ్‌లో భారీ దొంగతనం


## 16 తులాల బంగారం, 45 తులాల వెండి, రూ. 20,000 నగదు అపహరణ



కీసర మేజర్ న్యూస్, (మార్చి,9): నాగారం ఓల్డ్ విలేజ్‌కు చెందిన ప్రదీప్ కుమార్ కొప్పుల, తన కుటుంబంతో కలిసి మార్చి 8న శనివారం రాత్రి బీబీనగర్ పడమటి సోమారం శివాలయంకి వెళ్లారు. రాత్రి 8 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి వెళ్లగా, ఆదివారం రోజు (మార్చి 9) ఉదయం 8 గంటలకు తిరిగి వచ్చి చూడగా, ఇంటి తాళం విరగొట్టి ఉండడం గమనించారు.దొంగలు ఇంట్లోకి చొరబడి 16 తులాల బంగారం, 45 తులాల వెండి, రూ. 20,000 నగదు అపహరించినట్లు బాధితుడు ఫిర్యాదు చేశారు.సమాచారం అందుకున్న కీసర పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై కీసర ఇన్స్పెక్టర్ కస్పరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ, దొంగతనంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నాము. ఇంటి పరిసరాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలు పరిశీలిస్తున్నాం. త్వరలోనే నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.ఈ ఘటనపై స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి దొంగతనాలు పునరావృతం కాకుండా పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంటి వద్ద సీసీ కెమెరాలను పరిశీలించి, నిందితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# ఆరోగ్యసూక్తి యోగా – శారీరక, మానసిక శ్రేయస్సుకు మార్గం

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 09)ః యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఆదివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఓల్డ్ అల్వాల్ ఐటెన్షన్ రోడ్డులోని అల్వాల్ హిల్స్ మేన్ రోడ్డులో ఏర్పాటు చేసిన 'సోల్ ఫ్యూయల్ యోగ – వెల్నెస్ సెంటర్' ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై, సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల పెరుగుతున్న మానసిక, శారీరక అనారోగ్యాల నుంచి బయటపడేందుకు యోగా ఉత్తమ మార్గమని వివరించారు. మన ప్రాచీన ఆరోగ్య సూత్రాల్లో యోగాకు ప్రత్యేక స్థానం ఉందని, ఇది మానసిక ప్రశాంతతను కలిగించడంతోపాటు, శారీరక సమస్యలను అధిగమించే శక్తినిస్తుందని అన్నారు. యోగాచార్యులు కె. మల్లేష్ మాట్లాడుతూ, నియమిత యోగా సాధన ద్వారా ఏ మానసిక రుగ్మతనైనా అధిగమించవచ్చని, దీనికి అనేక ఉజ్వల ఉదాహరణలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయడం వల్ల వైద్యుల అవసరం తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, ఇంటర్నేషనల్ యోగాచార్యులు పూర్ణ సాయి విజయ్ కుమార్, వీరేషం, ఆనంద్ కుటుంబ సభ్యులు, మేడ్చల్ అర్బన్, రూరల్ అధ్యక్షులు డా. ఎస్. మల్లారెడ్డి, బుద్ధి శ్రీనివాస్, మాణిక్య రెడ్డి పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో విద్యను నేర్పించడమే లక్ష్యం

## ★యువన్ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు










జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 09):విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి విద్యను అందించడమే యువన్ హై స్కూల్ లక్ష్యమని స్కూల్ చైర్మన్ తాటి మహేష్, స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపల్ తాటి సుజాత అన్నారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవ సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ యువన్ హై స్కూల్ లో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సరీ నుండి ఏడవ తరగతి వరకు గల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకలలో పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో ఆట, పాటలు, నృత్య కళా నైపుణ్యంతో, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరిని అలరించారు. ఈ వేడుకలకు స్థానిక నాయకులు షేక్ జహంగీర్, కే లక్ష్మీనారాయణ, ఏనగండ్ల శ్రీధర్ గౌడ్, యంజాల అర్జున్, గుండు నర్సింగ్, షేర్ సింగ్ యోగి,కే శ్రీకాంత్, మనోజ్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు ప్రశంస పత్రాలు, మెడల్స్ అందించి, అభినందించారు. అనంతరం స్కూల్ చైర్మన్ తాటి మహేష్ మాట్లాడుతూ. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు చక్కని చదువు అందించడమే స్కూల్ యాజమాన్య లక్ష్యమని అన్నారు. గ్రాడ్యుయేషన్ అనేది విద్యార్థులకు ఒక మైలురాయి లాంటిది అని, క్రమశిక్షణతో విద్యార్థులు చక్కని చదువు నేర్చుకొని, వారి భవిష్యత్తుకు మొదటి అడుగుగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కో డైరెక్టర్ సుమ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండుట్రాక్టర్ల పట్టివేత – కేసు నమోదు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 09): మాడ్గుల మండలం అందుగుల వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండ ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేసి వాటి డ్రైవర్లు, యజమానులపై కేసు నమోదుచేసినట్లు మాడ్గుల పోలీస్‌సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి. వేణుగోపాల్‌రావు తెలిపారు. ఈమేర కు అందుగుల వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం మాడ్గుల పోలీసులు వాగువద్దకు చేరుకోగా అక్కడ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండ టిఎస్ 07హెచ్‌వి0859నంబరు కలిగిన ఒక ట్రాక్టర్‌తో పాటు కొత్తగా కొనుగోలుచేసిన ఎంబిఎన్‌డబ్లుబిడిబి5పిబిడి00327 నంబర్ గల మరో ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండడంతో రెండు ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కుతరలించడం జరిగిందని సి.ఐ తెలిపారు. ఈమేరకు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న అందుగుల గ్రామానికి చెందిన ఆయా ట్రాక్టర్ల డ్రైవర్లు, యజమానులపై కేసు నమోదు చేసి రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు సి.ఐ వేణుగోపాల్‌రావు తెలిపారు. మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం, మట్టి తరలింపుకు పాల్పడినట్లు గుర్తిస్తే వెంటనే మాడ్గుల పోలీసులకు సమాచారం అందించాలని సి.ఐ కోరారు.

# మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్లో ఎల్‌ఆర్‌ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 09)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్‌ఆర్‌ఎస్)కు సంబంధించిన సందేహాలు, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ప్రకటించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ హెల్ప్ డెస్క్ ప్రతిరోజు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ సంబంధిత సందేహాలను నివృత్తి చేసుకోవడానికి, అలాగే ఫీజు చెల్లింపుల వివరాల కోసం ప్రజలు 9492409781 నంబర్‌కు కాల్ చేసి సమాచారం పొందవచ్చని సూచించారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గౌతం పోట్రూ విజ్ఞప్తి చేశారు.

# రాఘవేంద్రనగర్‌లో అక్రమ భవన నిర్మాణాలు పట్టించుకొని టౌన్‌ప్లానింగ్ విభాగం



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 09): ఘట్‌కేసర్ మున్సిపల్ కేంద్రంలోని రాఘవేంద్రనగర్‌లో రెండు చోట్ల అక్రమ భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయి. పొందిన అనుమతికి విరుద్ధంగా అదనపు అంతుస్తుతో పాటు పెంట్‌హౌస్ నిర్మాణం జరుపుతున్నారు. అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ విభాగం అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ జేబులు నింపేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సదరు రెండు అక్రమ భవనాల్లో గ్రౌండ్‌ఫ్లోర్‌లో రెండు షట్టర్ల నిర్మాణంతో పాటు పెంట్ హౌస్ నిర్మాణం చేపట్టగా, మరోక భవనానికి అక్రమ అదనపు అంతస్తుతో పాటు పెంట్ హౌస్ నిర్మాణం చేపడుతున్నారు. ఇదంతా మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది, అధికారి దృష్టిలో ఉన్నప్పటికి చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో పలు అరోపణలు వినిపిస్తున్నాయి.

ఈ అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరిస్తారా లేక నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటారో వేచి చూడాలి.

# ఇంటిగ్రెటెడ్ స్కూల్ నిర్మాణానికి రెండు వందల కోట్లు మంజూరు

## ★ తాండూరు ప్రాంతంలో నిర్మాణం కానున్న స్కూల్

## ★ ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్దతో మంజూరు



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 09)ః తాండూరు ప్రాంతంలో ఇంటి గ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ద కృషితో ప్రభుత్వం రెండు వందల కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ కంప్లెక్స్ లో భాగంగా ఈ నిధులు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ఆమోదం తెలిపినట్లు వారు పేర్కొన్నారు. పెద్ద మొత్తం లో నిధులు మంజూరు కావడంతో పలువురు సంతోషం వ్యక్తం చేశారు.